# నీడలో దాగిన నిజం

రచన: శ్రీ బి. వి. రవికృష్ణ.

'ఏదో తప్పు చేసుంటుంది. వయసులో ఉన్న పిల్ల పెళ్ళి చెయ్యకపోతే' అని గుంపులోంచి ఆడగొంతు.

'తండ్రి కష్టాన్ని చూడలేక తను తెచ్చింది చాలక ఇబ్బందులు పడుతుంటే బ్రతికుండి ఎందుకని ఆత్మహత్య చేసుకొని ఉంటుంది' అని మగోడి గొంతు.

'ఇంట్లో ఏమైన అనిఉంటారు' అని మరో స్త్రీ.

—ఇలా ఒక్కొక్కరు లేనిపోని నిందలు, నిష్టూరాలు వేసి, చచ్చిపోయిందని బాధలేక ఈ నిందల్తో మరోబాధ పెడ్తేమ్తున్నారు పార్వతి తల్లి దండ్రులకు. ఏ ఒక్కరూ 'పాపం పోయింది మంచిపిల్ల' అనేవారు లేరు. పరితాపం చెప్పేవారు అంతకన్నా లేరు. సూరయ్య, నరసమ్మ ఇద్దరు పిల్లలు పార్వతి శవంపై పడి ఏడుస్తున్నారు.

పార్వతి ఇంటికి పెద్దపిల్ల. ఇరవై సంవత్సరాల పడుచు పిల్ల, లేమిలోనైనా కళగా ఉంటుంది. తనను కన్నందుకు కన్నవాళ్ళకు కృతజ్ఞతగా తనకు చేతనైన కష్టాల్ని సృష్టించి పెంచాలన్నది తన ఆశయంగా పెట్టుకుంది. పెండ్లి గురించి ఏవాడూ ప్రస్తావించలేదు. పార్వతి ఏతప్పుకు తల వంచదు. పార్వతి ఆ ఊరికి పెద్దవాడిగా చెలామణి అవుతున్న ఓ ధనవంతుడి ఇంట పని చేసేది.

ముఖలింగం పేరువింటే ఆ చుట్టుప్రక్కలవాళ్ళకు హడల్. అందుకేమో అతడు ధనవంతుడిగాను, పెద్దవాడి గాను పేరు పడ్డాడు.

పార్వతి ఏవాడు ఏఘోరం, నేరం చెయ్యదని సూరయ్యకు, నరసమ్మకు తెలుసు.

ఆ ముందురోజు ఇది జరిగింది ...

పనికి అలవాటుగా ముఖలింగం యింటికి పనికెళ్ళింది పార్వతి. ముఖలింగం భార్య పుట్టింటికి వెళ్ళింది. ఇంట్లో వంటచెయ్యడం, వడ్డించడం, యింటిపని చూడడం, ఈలాంటిపనులన్నీ పార్వతే చేసింది.

పార్వతి మామూలుగా ఎనిమిదింటికే వచ్చేది. కాని ఆరోజు పదిగంటలైనా యింటికి రాలేదు. ఇంత టైం అయినా యింకా యింటికి రాకపోవడం, సూరయ్య ఆతృత పడ్డాడు. క్షణం, క్షణం చూడసాగేడు. కాని తనకు నిరాశే మిగిలింది. భయం పార్వతి తల్లి దండ్రులను త్రుంగదీస్తుంది.

పదకొండు గంటలయింపి. సూరయ్య, ముఖలింగం యింటికి వెళ్లాడు.

ముఖలింగం మత్తుగా తాగి ఉన్నాడు. ముఖంలో నీర సంగా చాయలు కనిపిస్తున్నాయి. ఓ ముగ్గురితో పేకాడు తున్నాడు.

'పార్వతి ఉందా బాబు!' ఇంకా యింటికి రాలేదు'

'పార్వతా! ఎప్పుడో వెళ్ళిపోయింది' మత్తుగా అన్నాడు ముఖలింగం.

సూరయ్యకు నోటిమాట రాలేదు. పార్వతి! ఏమైందా అని భయానికి భయం పెరుగుతుంది. ఊళ్లో కరంటు పోయింది. దోవలో చీకటి క్రమ్ముకొంది. చీకటి, భయం ఒక్కటైయ్యాయి సూరయ్యకు. ఓ పక్కన లాంతర్ పట్టు కొని తెలిసినయిళ్ళకు వెళ్ళాడు. చీకటికి ఇంటికి రావటానికి భయపడిందేమో అని. 'పార్వతి ఉందా!' అని అడిగేవాడు వాళ్ళను సూరయ్య.

'మాకు తెలీదు' అనేవారు, 'ఇక్కడకు రాలేదు' అని సమాధానమిచ్చేవారు. ఎవరిని అడిగినా ఇదే సమాధానం.

ఇంటికివచ్చి 'పార్వతి బాబుగారియింటిదగ్గర లేదు, పెద్దయ్య, కోటేసుమామ, చిన్న అత్తగారి యింటికి వెళ్ళి చూసాను. కాని, అక్కడ లేదు' అన్నాడు ఒణుకుతున్న కంఠంతో.

నరసమ్మ ఏడుపు ప్రారంభించింది. ఆవేదన పడింది. వాళ్ళబాధనుచూచి పక్కింటి ఓ ముగ్గురి ఆడోళ్ళు ఓదారుస్తు న్నారు. సూరయ్య వంకో ఇద్దరుకలిసి హర్కిల్ లాంథర్ పట్టుకొని ఊర్లోను, పొలాలును అన్నీ వెతుకుతున్నారు. నూతులు, గోతులు, చెరువులు అన్నీ చూడసాగారు. కాని నిరాశే మిగిలింది.

ఇంటికి వచ్చారు - భార్య 'కనిపించిందా' అంది, ఏడు పును ఆపుకుంటూ ఆతృతగా.

'లేదు' జవాబు చెప్పాడు సూరయ్య.

నిద్దరలేక, ఏడుపుకళ్ళు ఉబ్బిపోయాయి. తెల్లవార్లు ఎదురుచూడసాగేరు పార్వతి రాకకోసం, ఏన్నోభ్రమలు వెంటాడుతున్నాయి.

ఓ సామివచ్చి, 'వెంకన్నా, వెంకన్నా, పార్వతి చచ్చి పోయింది. పార్వతిశవం బావిలో తేలుతుంది. త్వరగా రాండి అన్నాడు' తొందరగా అన్నాడు.

—ఇది జరిగింది—

కనకూతురు ఆత్మహత్య చేసుకునేటంత పిరికి వంతు రాలు కాదు. ఇది ఎవరో హత్యచేసారు. కాని ఈ విషయం ఎవరితో చెప్పుకోవడం, చెప్పినా నమ్ముతారా? అయినా ఎలా చెప్పాలి? ఏమని చెప్పాలి? దేనికైనా డబ్బు, పలుకు బడి ఉండాలి.

అంతలో ముఖలింగం వచ్చి, 'అయ్యో! పార్వతి చచ్చి పోయిందా? పాపం! ఏదో డబ్బు అప్పు చేసుంటుంది, ఆత్మహత్య చేసుకుంది! ఏంచేస్తాం! దానికర్మ' అంటూ విచారం వ్యక్తపరిచాడు ఆ డబ్బున్న ముఖలింగం.

ముఖలింగం చెప్పినమాటలు సూరయ్య గుండెలను బల్లెంతో పొడిచినట్లుంది. చచ్చింది పార్వతి అయినా, చంపుకున్నది సూరయ్య. దంపతులు.

'ఇదిగో సూరయ్యా? పార్వతి అంత్యక్రియలకోసం ఇది ఉంచుకో. ఏదో నాకు చేతనయింది అంటూ వంద రూపాయలనోటు అందించాడు.

పాపం! అమాయకురాలైన పార్వతి విలువ నూరు రూపాయలు.

పార్వతి అంత్యక్రియలు జరిగాయి.

* * *

'ముండాకూతురు! నేను బలాత్కరించానని అందరికీ చెప్తుందట! నన్నే జైల్లో పెట్టేస్తుందిట! అది నాకు లొంగిపోతే బ్రతికివుండేది. నన్ను ఎదిరించి బ్రతికి బయటపడేవారు ఈ ఊర్లోనే లేరు!

ఇదిగోయ్, ఈ 2 వేలు. ఇద్దరు ఉంచుకోవి, ఈ పూట బీర్ త్రాగండి. ఈవిషయం మీలోనమాత్రం ఉంచు కోండి! నేను చంపించానన్నా, మీరు చంపారన్నా ఎవరికి తెలిసినా మన పీకలు పోతాయి! ఆ, జాగ్రత్త! అప్పటికి త్రాగినకళ్ళతో! ముఖలింగం.

ఆ యిద్దరు దృఢకాయులతో కలిసి 'పార్వతిచావు' సందర్భంలో 'ఛీర్స్' అంటూ మరో పెగ్ వేసాడు ముఖ లింగం!


జి. ఐ.

IS : No. 9079

* ఎలెక్ట్రిక్ మోటారులు
* పంపుసెట్లు
* మోనోబ్లాకులు



మేము స్క్రీన్ ప్రొటెక్టెడ్ షైప్ స్క్విరల్ కేజ్ ఇండక్షన్ మోటారులను 2, 3, 5, 7, 5 & 10 H.P. లలో 400/440 వోల్టులలో 50 సైకిల్సు ఎ. సి. సప్లైకు తగినట్టుగా తయారుచేయుచున్నాము.

: వివరములకు :

Phone : Office : 31387 Resi: 33268

**Gopalakrishna Industries**

163, PATEL ROAD : : COIMBATORE - 641 009.